క్లుప్తంగా

వైభవంగా మండల పూజలు

నిమ్మనపల్లె : నిమ్మనపల్లె పంచాయతీలోని పెద్దదళితవాడలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయంలో 41 రోజుల మండల పూజలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని అభయాంజనేయ సహిత నాగేంద్రస్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద రామకోటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూ రీసర్వేతో శాశ్వత పరిష్కారం

కలికిరి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దారు భాగ్యలత అన్నారు. మండలంలోని మేడికుర్తి రెవెన్యూ గ్రామంలో గురువారం ఆమె డ్రోన్ సర్వేను ప్రారంభించారు. మొదటగా గ్రామంలో డ్రోన్ సర్వేతో హద్దులు గుర్తించి, తరువాత భూ రీసర్వే చేయడం జరుగుతుందని తహసీల్దారు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచ్ నాగవేణి, కార్యదర్శి రమేష్, వీఆర్‌ఓ శంకరయ్య, విలేజ్ సర్వేయర్ ఫిర్దోష్ పాల్గొన్నారు.

రుణాల అక్రమాలపై విచారణ

బి.కొత్తకోట : బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు మంజూరైన రుణాలు తిరిగి చెల్లించని సంఘాలపై కమిటీ ద్వారా విచారణ జరిపిస్తామని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం టి.మురళి అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో సంఘ మిత్రలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు చెల్లించని సంఘాల నుంచి కట్టించాలన్నారు. ఈ రుణాలు చెల్లించకపోవడానికి బోగస్ పేర్లతో రుణాలు ఎవరైనా తీసుకున్నారా లేక రుణాలు అక్రమాల బాట పట్టాయా అన్నది తేల్చుతామని చెప్పారు. ఆర్థిక అవకతవకపై కఠిన చర్యలకు సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్య పథకాలైన చేదోడు, చేయూత, హౌసింగ్ పథకాలకు నిధుల మంజూరు విషయంలో ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి రుణప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో సీసీలు రమేష్, నంద, పుష్ప, సంఘమిత్రలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ములకలచెరువు : గతేడాది విధి నిర్వహణలో ఉండగా రోడ్డు ప్రమాదంలో ఈఎంటి ఎ.రాజేష్ మృతి చెందాడు. ఆయన కుటుంబానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా 108 యూనియన్ నాయకులు రూ.లక్షను చెక్ రూపంలో గురువారం అందించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శివకుమార్, రసూల్, గోపీనాథ్, చంద్రబాబు, గణేష్, సాంబ, రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

'కేజీబీవీ'లో వైద్య పరీక్షలు

నిమ్మనపల్లె : మండల పరిధిలోని ముష్టూరు కస్తూరిబా గాంధీ విద్యాలయంలో విద్యార్థినులకు స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ జులేకాబేగం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం 104 వాహనం ద్వారా కేజీబీవీలో వైద్య శిబిరం నిర్వహించారు. 230 విద్యార్థినులకు సాధారణ వైద్య పరీక్షలు, కంటి పరీక్షలను చేశారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. అనంతరం ముష్టూరు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు. స్థానికులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ మునివెంకటప్ప, ఎంఎల్‌హెచ్‌పి సంధ్య, ఎఎన్‌ఎం అబీదా, సూపర్‌వైజర్లు దేవకుమారి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

చదువులో రాణిస్తే ఉత్తమ అవకాశాలు

మదనపల్లె సిటీ: విద్యార్థులు చదువులో రాణించి ఉత్తమ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ బాలికల కాలేజీ ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో ఆ కాలేజీ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అవసరం మేరకు సెల్‌ఫోన్ వినియోగించాలన్నారు. భయంవీడి అవగాహనతో పరీక్షలు రాయాలని సూచించారు. ముఖ్య అతిథి విశ్రాంత లెక్చరర్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఒత్తిడికి గురికాకుండా రాయాలన్నారు. అధ్యాపకులు సతీషకుమార్‌రెడ్డి, శ్రీదేవి, మాలతి, వెంకటరమణ విద్యార్థులకు ఫైల్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శివపార్వతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రెడ్డప్పరెడ్డి, మోటివేటర్ రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ యాజమాన్యంపై అవగాహన

కలికిరి: తిరుపతి శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల బీఎస్సీ(అగ్రికల్చర్) విద్యార్థులు అగ్రికల్చర్ టూర్‌లో భాగంగా గురువారం కేవీకే నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసులు మామిడి నర్సరీ మొక్కల పెంపకం, నిమ్మ, పూల నారు, కూరగాయల నారు, టమాట, మిల్లెట్స్ విలువ ఆధారిత ఉత్పత్తులపై విద్యార్థులకు వివరించారు. అలాగే ఆర్టిఫిషియల్ ఎగ్ ఇంకుబేటర్, వర్మీకంపోస్టు, అజోల్ల తదితరాలపై పశువైద్య శాస్త్రవేత్త కె.నవీన విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ కళాశాల అధ్యాపకులు అరుణశ్రీ, సంతోష్, నిర్మల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో ఆదాయం అదుర్స్

- 11 నెలల్లో రూ.1.52 లక్షల ఆదాయం
- జిల్లాలో మదనపల్లె డిపో ఫస్ట్

కార్గో సేవల ద్వారా నెలల వారీగా ఆదాయం

నెల	ఆదాయం
2022 ఏప్రిల్	11,79,165
2022 మే	12,56,139
2022 జూన్	14,48,490
2022 జూలై	15,96,926
2022 ఆగస్టు	18,23,478
2022 సెప్టెంబర్	15,03,307
2022 అక్టోబర్	14,11,441
2022 నవంబర్	11,63,657
2022 డిసెంబర్	12,84,779
2023 జనవరి	12,52,383
2023 ఫిబ్రవరి	12,90,476



ఆర్టీసీ డిపోలోని కార్గో కార్యాలయం

మదనపల్లె సిటీ: సరుకు రవాణాపై ఆర్టీసీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. గతంలో కేవలం పార్సిల్ సర్వీసులకే పరిమితమయ్యేది. తాజాగా డోర్ డెలివరీ సేవలను విస్తరించడంతో ఆదాయం మరింతగా పెరుగుతూ వస్తోంది. మదనపల్లె ఆర్టీసీ 2 డిపో పరిధిలో కార్గో సేవల ద్వారా లక్ష్యం మేర ఆర్జిస్తున్నట్లు చెబుతున్నారు. 2022 ఏప్రిల్ నుంచి 2023 ఫిబ్రవరి వరకు 11 నెలలకు రూ.1.52 లక్షలకు పైగా ఆదాయం వచ్చింది. అన్నమయ్య జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. మదనపల్లె పరిసర ప్రాంతాల్లో పలు రకాల ఉత్పత్తులను రవాణా చేస్తున్నారు.

పెరిగిన ఆదరణ

కార్గో సేవలు ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించడంతో ఆదరణ పెరిగింది. బస్టాండు మేనేజర్‌తోపాటు మరో ఐదుగురు సిబ్బంది నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. హమాలీలు నిత్యం అందుబాటులో ఉంటారు. విజయవాడ, హైదరాబాదుకు పూలు, ఇతర కూరగాయలు ఎగుమతి చేస్తున్నారు. దీంతోపాటు ఇతర ఉత్పత్తులను పలు ప్రాంతాలకు తరలిస్తున్నారు. రోజుకు సగటున రూ.50 వేల ఆదాయం లభిస్తోంది.

ఏజెంట్లు నియామకం

కార్గో సేవలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఆర్టీసీ కార్గో ఏజెంట్లను నియమించింది. పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏజెంట్లను నియమించారు. దీంతో ప్రైవేటు కొరియర్ కంపెనీలకు దీటుగా ఆర్టీసీ పని చేస్తోంది. పార్సిళ్లను డోర్ డెలివరీ చేస్తున్నారు.

సేవలు వినియోగించుకోవాలి



ప్రజలు ఆర్టీసీ కార్గో సేవలు వినియోగించుకోవాలి. 24 గంటల్లో గమ్యస్థానానికి చేరేలా చూస్తున్నాం. వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు సేవలు విస్తృతం చేస్తాం. బస్సుల్లో డిక్కీ బుకింగ్ సౌకర్యం ఉంది. టాప్ బుకింగ్ కూడా చేసుకోవచ్చు. డిపో ప్రాంగణంలో కార్గోకు ప్రత్యేక భవనం నిర్మాణం చేస్తాం.
– ఆర్‌సీ నిరంజన్, ఆర్టీసీ 2 డిపో మేనేజర్

పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలి

మదనపల్లె : ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఆర్డీఓ ఎం.ఎస్.మురళి అన్నారు. గురువారం పట్టణంలోని జెడ్పీహైస్కూల్‌లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండోవిడత శిక్షణాతరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల విధులకు సంబంధించి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని, బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, బ్యాలెట్ పేపర్ల పరిశీలన పూర్తయిందన్నారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.


పీఓ, ఏపీఓలకు శిక్షణ ఇస్తున్న ఆర్డీఓ మురళి

ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి

ఎంపీ పి.వి. మిథున్‌రెడ్డి

పీలేరు : ముస్లింలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రాజంపేట ఎంపీ పి.వి. మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. పీలేరు పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు, ముతవల్లీలు తిరుపతిలో ఎంపీ మిథున్‌రెడ్డిని కలసి పలు సమస్యలు విన్నవించారు. ప్రధానంగా పీలేరుకు ఉర్దూ డిగ్రీ కళాశాల, ఉర్దూ డైట్ కళాశాల, మండలంలో 22 మసీదులకు పొసిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేపించాలని విన్నవించారు. వేపులబైలు వద్ద జాతీయ రహదారి నాలుగులేన్ల రహదారి విస్తరణలో భాగంగా కోల్పోయిన మదరసా స్థానంలో వేరే చోట మదరసా నిర్మించి ఇవ్వాలని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించి ముస్లింల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతిపాదిస్తామని తెలిపారు. అనంతరం ఎంపీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా, న్యాయవాది షౌకత్‌అలి, ముతవల్లీలు అల్లావుద్దీన్, గడిబాషా, నాయకులు మసూద్, మునీర్, అబీద్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీ మిథున్‌రెడ్డిని సత్కరిస్తున్న ముస్లిం నేతలు

నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి

పెద్దమండ్యం : ప్రభుత్వ పాఠశాలల్లో నాడు–నేడు కార్యక్రమం ద్వారా చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన గురువారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులపై అధికారులు వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువస్తే.. బాధ్యతగా తీసుకొని పరిష్కరించాలని తెలిపారు. పక్కాగృహాలు మంజూరైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సర్పంచ్‌లు కోరారు. మండలంలోని కొలిమికాడపల్లె, కలిచెర్ల దళితవాడల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు సర్పంచ్‌లు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాల మేరకు మండలంలో 41 పనులు 78 లక్షలతో చేపడుతున్నట్లు ఏఈ హరిప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పీరమ్మ, వైస్ ఎంపీపీ టి జయచంద్రారెడ్డి, ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్, ఎంపీడీవో శ్రీధర్‌రావు, ఎంఈవో మనోహర, డెప్యూటీ తహసీల్దార్ గౌరీశంకర్, ట్రాన్స్‌కో ఏఈ శంకరరెడ్డి, ఎంఈవో మనోహర, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

పీలేరు రూరల్ : పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి అన్నారు. గురువారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పీలేరు వాసవిక్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 75 మంది మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ సోమిశెట్టి సురేష్‌బాబు, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పామిడి నాగరాజ, జోన్ చైర్‌పర్సన్ పామిడి జయచంద్ర, గ్రేటర్‌క్లబ్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్, సెక్రటరీ ఆమూరి శివపణి, ట్రెజరర్ గోవర్దన్, కపుల్స్ ప్రెసిడెంట్ మహిదర్, సెక్రటరీ వెంకటసురేష్, ట్రెజరర్ శంకర్, కపుల్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ గ్రంథే నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దతిప్పసముద్రం : మహిళలకు కల్పించిన అన్ని రకాల రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, ఎస్‌బీఐ మేనేజర్ గంగాధర్, ఏపీఎం సాంబశివ, ఫీల్డ్ ఆఫీసర్ రవి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయం ఆవరణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులు, సీసీ, సంఘమిత్రలను సన్మానించారు.


పీలేరు రూరల్ : మహిళలను సన్మానిస్తున్న వాసవి క్లబ్ నిర్వాహకులు

అభివృద్ధిలో ముందుండాలి

తంబళ్లపల్లె : మహిళలు ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి ముందుండాలని మండల సమాఖ్య అధ్యక్షురాలు కుమారమ్మ తెలిపారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఏపీఎం గంగాధర్, ఎంఎస్ కార్యదర్శి అరుణ, కోశాధికారి ప్రమీళ, సీసీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వంటింటికి పరిమితం కావద్దు

కురబలకోట: ప్రతిభ పాటవాలున్న మహిళలు వంటింటికి పరిమితం కావద్దని ఎంపీడీఓ దిలీప్‌కుమార్ తెలిపారు. మహిళా దినోత్సవంలో భాగంగా వెలుగు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మండల మహిళా అధికారులు, ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎం నీరజ, శ్రీనివాసులు, శంకరమ్మ, వసంత, తులసి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం సురక్షితం

కలకడ : ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం సురక్షితమని కలకడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున అన్నారు. గురువారం కలకడ పీహెచ్‌సీలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రాం కింద 16 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తం, బరువు, ఆరోగ్యపరిస్థితులు తెలుసుకుని హైరిస్క్ ఉన్న ఆరుగురిని ప్రసవం కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకుంటే.. బేబి కిట్ ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకుని రక్తం పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాజమ్మ, ఎంపీహెచ్‌ఈఓ వెంకటేశు, సూపర్‌వైజర్ వెంకటేశ్వరరావు, సిబ్బంది బాగ్యలక్ష్మి, ప్రత్యూష, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ముదివేడు జాతరకు ప్రత్యేక బస్సులు

మదనపల్లె సిటీ : కురబలకోట మండలం ముదివేడు దండుమారెమ్మ జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆర్టీసీ–1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. 12న రాత్రి, 13న పగలు తిరునాలకు 20 ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జాతరకు వచ్చే వారు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

ములకలచెరువు : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం తగదని ఎంపీపీ సాయిలీలా, జెడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సాయిలీలా అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ములకలచెరువు, చౌడసముద్రం జగనన్న కాలనీల్లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని ట్రాన్స్‌కో అధికారులకు ఆదేశించారు. పక్కా గృహాల అర్హులకు ప్రొవిజన్ సర్టిఫికెట్లు అందించాలని సూచించారు. మండల వ్యాప్తంగా పక్కా గృహాలు, పింఛన్లు అర్హులకు అందేలా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ అశ్వని, సింగిల్ విండో చైర్మన్ ఏవీ గౌరీశంకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ అశ్వని

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

మదనపల్లె : ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జింకాచలపతి కోరు. స్థానిక 11వ వార్డులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే 14వ వార్డులో అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, కౌన్సిలర్ షబానా, 25వ వార్డులో కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్ తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు.

పెద్దతిప్పసముద్రం : మండలంలోని అంకిరెడ్డిపల్లి, పట్టెంవాండ్లపల్లి, నవాబుకోట పంచాయతీల్లో ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, సచివాలయ మండల కన్వీనర్ ద్రిప్ రమణ, మండల కన్వీనర్ సుబ్బరాం ప్రచారం నిర్వహించారు. సింగిల్‌విండో అధ్యక్షుడు సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీటీసీ కేశవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు మంజునాథ్‌రెడ్డి, లక్ష్మీపతి పాల్గొన్నారు.

కేవీపల్లె : ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి కోరారు. మండలంలోని ఎంపీపల్లె, వగళ్ల పంచాయతీల పరిధిలో కరపత్రాలు అందజేసి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ సతీష్‌రెడ్డి, సర్పంచ్ రత్నాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ఈశ్వరయ్య పాల్గొన్నారు.


పెద్దతిప్పసముద్రం : ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నిమ్మనపల్లె : వైఎస్సార్ సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి మద్దతుగా వెంగంవారిపల్లె, సామకోటివారిపల్లె, ఎగువమాచిరెడ్డిగారిపల్లె, అగ్రహారం గ్రామాల్లో మండల సచివాలయ కన్వీనర్ రామమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆర్‌బీకే చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్‌రఫీ, వైఎస్సార్ సీపీ నాయకులు యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

కురబలకోట: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి.దస్తగిరి, అంగళ్లు సర్పంచ్ పోరెడ్డి విశ్వారెడ్డి కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో వారు ప్రచారం నిర్వహించారు. ఆర్సీ ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ములకలచెరువు: స్థానిక వినాయక్‌నగర్, రాజీవ్ నగర్, త్యాగరాజు వీధిలో సర్పంచు రహమత్‌బీ, ఎంపీటీసీ ఆయిషా కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ చైర్మన్ రవీంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సదాశివప్ప పాల్గొన్నారు.

తంబళ్లపల్లె: మండలంలోని పలు పంచాయతీలలో ఆయా పంచాయతీ ప్రతినిధులు కరపత్రాలు పంచుతూ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వత చంద్రశేఖర్రెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

పీలేరు : పీలేరు పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో కరపత్రాలు అందజేసి ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉదయ్‌కుమార్, చిన్నయల్లప్ప, గిరిధర్‌రెడ్డి, అబీద్, అల్లాబక్షు, మునీర్, సచిన్, నాగార్జున, అరుణ్, విక్టరీ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

వాల్మీకిపురం : మండలంలోని చింతపర్తిలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు నీళ్లభాస్కర్, మండల సచివాలయ కన్వీనర్ రాయుడు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. నాయకులు పాల్గొన్నారు.

30 రకాల ధాన్యాలతో భూసారం పెంపు

వాల్మీకిపురం: 30 రకాల ధాన్యాలతో భూసారాన్ని పెంపొందించవచ్చునని ప్రకృతి వ్యవసాయ మాస్టర్, ట్రైనర్ శ్రీనివాసులు, మునీరా అన్నారు. గురువారం మండలంలోని అయ్యవారిపల్లి ప్రకృతి సాగు వ్యవసాయ క్లస్టర్ పరిధిలో 4550 కిలోలతో 350 కిట్లను రైతుల సహకారంతో తయారు చేశారు. 30 రకాల ధాన్యాలతో 13 కిలోల బరువుతో ఒక్కో కిట్‌ను తయారు చేశారు. ఇందులో జొన్న, మొక్కజొన్న, సజ్జ, ఉలవలు, అలసంద, పెసర, ఉద్దులు తదితర ధాన్యాలు ఉంచారు. అయ్యవారిపల్లి ప్రకృతి క్లస్టర్ పరిధిలోని చింతపర్తి, మంచూరు, అయ్యవారిపల్లి ప్రకృతి వ్యవసాయశాఖ వీవోల నుంచి ఆయా సంఘాల సభ్యులు రుణాలు పొంది ఈ కిట్లను తయారు చేసుకున్నారని, వీటిని రుతు పవనాల కన్నా ముందే విత్తుకోవడం కోసం రైతులు సిద్ధం చేసుకున్నారని శ్రీనివాసులు తెలిపారు. ఈ తరహా పద్ధతి వలన తమ వ్యవసాయ క్షేత్రాలలో భూసారాన్ని పెంచుకోవచ్చునని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయశాఖ సిబ్బంది రెడ్డిబాషా, పెద్దరెడ్డెయ్య, పద్మావతి, స్వాతి, హేమలత, అనురాధ, రాధ రైతులు తదితరులు పాల్గొన్నారు.


విత్తనాలను పంపిణీ చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

వైభవంగా ముక్కంటేశ్వరస్వామి రథోత్సవం

రామసముద్రం : రామసముద్రం మండలం నరసాపురం గ్రామంలో వెలసిన శ్రీముక్కంటేశ్వరస్వామి ఉత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి వైభవంగా రథోత్సవం నిర్వహించారు. అలాగే గురువారం స్వామివారికి దీపోత్సవం నిర్వహించారు. స్వామివారి రథోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. హాజరైన భక్తులకు నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దేవరెద్దులను ఊరేగించారు. భారీ ఎత్తున టపాకాయలు పేల్చుతూ బ్యాండ్ వాయిద్యాలు, కోలాటలు, చక్కభజనలు నడుమ స్వామివారి రథం ముందుకు కదిలింది. గ్రామం విద్యుత్ కాంతులతో పున్నమి వెన్నెలను తలపించింది. స్వామివారిని రకరకాల పుష్పాలతో అలంకరించి ఊరేగింపు నిర్వహించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే రామసముద్రం దిగువపేటలో వెలసిన శ్రీచంద్రశేఖరస్వామి ఉత్సవాలలో భాగంగా గురువారం స్వామి వారి చక్రస్నానం కార్యక్రమం నిర్వహించారు.

వెంకటరమణస్వామి రథోత్సవం

మండలంలోని చెంబకూరులో శ్రీగట్టువెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం వైభవంగా రథోత్సవం నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చెంబకూరు పురవీధుల్లో స్వామివారిని రథోత్సవంపై మేళతాళాలు, కోలాటం, చెక్కభజనల మధ్య ఊరేగించారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.


ముక్కంటేశ్వరస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తజనం

నేడు చేపల చెరువుల వేలం

నిమ్మనపల్లె : తవళం పంచాయతీకి చెందిన చేపల చెరువులకు శుక్రవారం వేలం పాట నిర్వహించనున్నట్లు సర్పంచు రెడ్డప్ప తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఎంపీడీఓ లీలామాధవి ఆధ్వర్యంలో వేలం పాట జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

పంచాయతీకి వేలం ద్వారా పెరిగిన ఆదాయం

కలకడ : కలకడ గ్రామ పంచాయతీకి వేలం పాటల ద్వారా ఈ ఏడాది ఆదాయం పెరిగిందని ఎంపీడీఓ నారాయణ తెలిపారు. స్థానిక సచివాలయం ఆవరణలో సర్పంచ్ ప్యారీజాన్ అధ్యక్షతన గురువారం వేలం పాటలు నిర్వహించారు. దినసరి టమాట మార్కెట్‌ను ఎ.షఫీవుల్లా రూ.18,20,000, కూరగాయల వారపు సంతను యం.ఎస్.అక్రం రూ.14,15,000, ప్రైవేటు బస్టాండ్‌ను ఖాదర్‌వల్లీ రూ.1,63,000, జంతు వధశాలను డి.జిలానీ రూ.2,500, పంచాయతీ కార్యాలయం పరిధిలోని గది నంబర్ :1ను సాదిక్ నెలసరి అద్దె రూ.16,000, గది నంబర్: 2ను ఎస్.బాబు రూ.10,400, గది నంబర్: 3ను ఆర్.మాసుంసాబ్ రూ.10,300కు దక్కించుకున్నారు. గతేడాది మొత్తం రూ.2,06,000 రాగా ఈ ఏడాది రూ.34,37,200 వచ్చిందని ఎంపీడీఓ తెలిపారు. ఈ నిధులను పంచాయతీ అభివృద్ధి, పారిశుధ్య పనులు వంటివి చేపట్టడానికి వినియోగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ముబారక్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు షావత్‌అలీఖాన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఇర్షానీబాష, జిలానీబాష, పంచాయతీ కార్యదర్శి నందిని, బిల్‌కలెక్టర్ హరి, ఓబులేశు తదితరులు పాల్గొన్నారు.


వేలం పాటను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ నారాయణ

ఆర్టీసీ ఖాళీ రూమ్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

పీలేరు రూరల్ : పీలేరు ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో ఖాళీ రూములకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎం కుమార్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక బస్టాండ్ పరిధిలో 9 పక్కాషాపులు, మదనపల్లె రోడ్డులో 4 డాట్ షాపులు, 19 ఓపెన్ స్పేస్ షాపులు ఉన్నాయని చెప్పారు. ఆసక్తి గల వారు పండ్లు, పూలు, జువెలరీ, బేకరీ, ఫ్యాన్సీ, కూల్‌డ్రింక్స్, స్వీట్‌షాప్స్, చాట బండార్, పండ్లు, జిరాక్స్, ఇంటర్నెట్, ఎగ్‌మార్ట్, టీకాఫీ స్నాక్స్, వెజ్, నాన్‌వెజ్ ఫాస్ట్‌ఫుడ్ తదితర వ్యాపారాలు చేసుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే కలికిరిలో రెండు పక్కా షాపులు, రెండు ఖాళీ జాగా షాపులకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. డిపో కార్యాలయంలో పీలేరుకు రూ.1180, కలికిరికి రూ.890తో దరఖాస్తు ఫారంలు పొందవచ్చునని తెలిపారు. ఈ నెల 17న మధ్యాహ్నం 2 గంటల లోపు రాయచోటి ప్రజా రవాణా అధికారి కార్యాలయం టెండరు బాక్సులో వేయాలని కోరారు.

రేపు గర్నిమిట్ట వారపుసంతకు వేలం

కేవీపల్లె : గర్నిమిట్ట వారపుసంత గేటు వసూలు హక్కు పొందడానికి శనివారం గర్నిమిట్ట గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి సిగ్బతుల్లా తెలిపారు. 2023–24 సంవత్సరానికి సంబంధించి శనివారం ఉదయం 11 గంటలకు వేలం పాట ఉంటుందని ఆయన చెప్పారు.